# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 15 జులై, 2026 | పేజీలు : 08


## పివిఎన్ఆర్ ఓసి ప్రాజెక్టుకు ఎన్ఓసి అనుమతులు ఇప్పించాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి మెమోరండం అందజేసిన ఏఐటీయుసి నాయకులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేయబోయే పీవీ నరసింహారావు (పివిఎన్ఆర్) వెంకటపురం ఓసి కి ఎన్ఓసి క్లియరెన్స్ ఢిల్లీ నుంచి ఇప్పించగలరని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. మంగళవారం భూపాలపల్లిలో సింగరేణి భరోసా యాత్రలో భాగంగా కేటీకే 8ఇంక్లైన్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్ ఆధ్వర్యంలో మెమోరండం అందజేశారు. సింగరేణి సంస్థ భవిష్యత్ అభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తి పెంపునకు, కార్మికుల దీర్ఘకాలిక ఉపాధి భద్రతకు ఎంతో కీలకమైన తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్ ను సింగరేణి సంస్థ కు

వివరాలు 2లో

# పారాక్వాట్ నిషేధంపై కేంద్రం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ

### హర్షం వ్యక్తం చేసిన వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

**ప్రజాపక్షం/వరంగల్:** దేశవ్యాప్తంగా పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)ను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ముసాయిదా (డ్రాఫ్ట్) నోటిఫికేషన్ జారీ చేయడంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హర్షం వ్యక్తం చేశారు. రైతుల ప్రాణాలను కాపాడడంతో పాటు భూసారం, ప్రజారోగ్య పరిరక్షణకు ఈ నిర్ణయం కీలక మలుపుగా నిలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు.పారాక్వాట్ డైక్లోరైడ్ వల్ల వ్యవసాయ భూముల సారవంతత దెబ్బతినడమే కాకుండా, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని డాక్టర్ కడియం కావ్య గత కొంతకాలంగా ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో గత పార్లమెంట్ సమావేశాల్లో మార్చి 27, 2026న లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తిన ఎంపీ, దేశ వ్యాప్తంగా పారాక్వాట్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు."సాయిల్ హెల్త్ – పబ్లిక్ హెల్త్" అనే నినాదంతో భూసారం పరిరక్షణ, ప్రజారోగ్య రక్షణ అంశాలపై నిరంతరం గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తికి స్పందిస్తూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పారాక్వాట్ వినియోగంపై నిషేధం విధించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలకు పరిమిత కాలం మాత్రమే నిషేధం విధించే అధికారం ఉండటంతో, దేశవ్యాప్తంగా శాశ్వత నిషేధం అవసరమని ఎంపీ కేంద్ర ప్రభుత్వ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు.ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ మంత్రులను కలిసి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు వివిధ రాష్ట్రాల ఎంపీల మద్దతును కూడగట్టి పారాక్వాట్‌పై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు విషప్రయోగాల మరణాల్లో కూడా ఈ రసాయనం కీలక పాత్ర పోషిస్తోందని,

వివరాలు 2లో



## విద్యార్థులు తల్లిదండ్రుల కలలను
# సాకారం చేసేలా కష్టపడాలి



### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/కొడకండ్ల:** విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా కష్టపడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం కొడకండ్ల మండలంలోని తెలంగాణ డెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, వసతులు, సదుపాయాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సీట్ల కోసం ఎంతో పోటీ ఉందని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యా సంస్థలలో అందిస్తున్న సౌకర్యాలు ప్రత్యేక తరగతులు ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా లభించడం లేదన్నారు. విద్యార్థుల ప్రతిభను మెరుగపరిచేందుకు అన్ అకాడమీ తరగతులను నిర్వహిస్తున్నామని వాటి ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన అవగాహన, శిక్షణ పొందాలన్నారు. ఈ పరిశీలనలో విద్యాశాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు
# కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర ప్రభుత్వం రూ.54 వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి
### సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** సింగరేణి తెలంగాణకు గుండెకాయలాంటిదని అని, దేశ ఇంధన భద్రతలో కీలక పాత్ర పోషిస్తోందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం, దుర్వినియోగం వల్ల సింగరేణి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వి.ఎల్. కన్వెన్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ముఖ్య అతిథిలగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి తెలంగాణకు గుండెకాయలాంటి సంస్థ అని, దేశ ఇంధన భద్రతలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం, దుర్వినియోగం వల్ల సింగరేణి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని

వివరాలు 2లో



## ప్రభుత్వ శాఖల్లో ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జులై 15న హైదరాబాద్ లో జరిగే నిరుద్యోగుల మహా ధర్నాకు హనుమకొండ జిల్లాలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. రామ్ నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ లు మహా ధర్నా కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని,నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచకపోగా, తమ వయో పరిమితి మించిపోతోందని నోటిఫికేషన్లు విడుదల చేయాలని పోరాటం చేస్తున్న నిరుద్యోగుల ఉద్యమాలను అణచివేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తుంటే మాట దాటవేస్తున్నారని విమర్శించారు. ఖాళీల భర్తీకి ఎటువంటి చర్యలు తీసుకోకుండా, అసత్య ప్రకటనలు,మోసపూరిత హామీలతో నిరుద్యోగులను ఇంకా ఎంత కాలం మోసం చేస్తారని ప్రశ్నించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని, డీఎస్సీ,గ్రూప్1,2,3,4లతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగులు అందరికీ నెలకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఎలాంటి వివాదాలు, కోర్టు కేసులు లేకుండా వివాదాస్పదమైన జీవోలను తొలగించి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులన్నింటినీ తక్షణమే భర్త చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీ న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర కమిటీస ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగుల మహా ధర్నా కు జిల్లాలోని అన్ని మండలాల నుండి యువత హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## నాజ్య తండాలో ఇంటింటికీ భగీరథ నీరు

**ప్రజాపక్షం/నెక్కొండః** ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న నాజ్య తండా ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. చెరువుముందరి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నాజ్య తండాలో మంగళవారం ఇంటింటికీ భగీరథ తాగునీటిని సరఫరా చేశారు. దీనితో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కునుసోత్ మంగమ్మ శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న స్వచ్ఛమైన తాగునీటిని ప్రతి కుటుంబం బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. నీటి ప్రతి బొట్టు విలువైనదే..వృథా చేయకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే ఉపయోగించాలి, పైప్‌లైన్‌లు, కుళాయిల వద్ద లీకేజిలు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతర తాగునీటి సరఫరా గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ఈ సౌకర్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ మ్యాన్ శ్రీకాంత్, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ః** పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా, నాణ్యమైన సేవలు అందించాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం జిడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో కొనసాగుతున్న అనధికార నిర్మాణాలు, శిథిలావస్థలో ఉన్న ప్రమాదకర భవనాలు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, టిడిఆర్‌ల జారీ, ప్రభుత్వ స్థలాలు, రహదారులపై అక్రమణలు, అనధికార హోర్డింగ్‌లు, పోస్టర్లు, ఫ్లెక్సీల తొలగింపుపై సమీక్ష నిర్వహించారు. అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవన నిర్మాన నిబంధనల ఉల్లంఘనలు, సెల్లార్ దుర్వినియోగం ఉపేక్షించవద్దని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, టిడిఆర్‌ల జారీని వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులు, కాలువలు, ఫుట్‌పాత్‌లపై అక్రమణలను ప్రత్యేక కార్యాచరణతో తొలగించాలని, ప్రభుత్వ ఆస్తులపై అతికించిన అనధికార పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. నగరాభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ నిబంధనల అమలులో రాజీ లేకుండా పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిఎఫ్ఓ శంకర్ లింగం, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, ఏసిపిలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సఫాయి మిత్రల సంక్షేమానికి పెద్ద పీట




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ః** పారిశుధ్య కార్మికుల సంక్షేమమే జిడబ్ల్యూఎంసి లక్ష్యమని కమిషనర్ టి వెంకన్న అన్నారు. మంగళవారం నమస్తే దినోత్సవం సందర్భంగా జిడబ్ల్యూఎంసి కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని పారిశుధ్య కార్మికులు, సఫాయి మిత్రలను అభినందించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు విధుల నిర్వహణలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల(పిపిఈ) వినియోగం, వ్యర్థాల సురక్షిత నిర్వహణ, ఆరోగ్య పరిరక్షణ, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం 60 మంది సఫాయి మిత్రలకు గ్లౌజులు, మాస్కులు, రిఫ్లెక్టివ్ జాకెట్లు, గమ్‌బూట్లు తదితర భద్రతా సామాగ్రితో కూడిన పిపిఈ కిట్లను పంపిణీ చేశారు. అర్హులైన సఫాయి మిత్రులకు కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ కార్డులను కూడా అందజేశారు. ఈ కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. నగర పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర అమూల్యమని కమిషనర్ వెంకన్న కొనియాడారు. వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి జిడబ్ల్యూఎంసి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విధుల నిర్వహణ సమయంలో ప్రతి కార్మికుడు తప్పనిసరిగా భద్రత పరికరాలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ప్రజారోగ్య విభాగ అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులు, సఫాయి మిత్రలు పాల్గొన్నారు.

## నర్సంపేటలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నెక్కొండః** నర్సంపేట నియోజవర్గ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించేందుకు శంకర ఐ ఫౌండేషన్, జనతా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం(జులై 15)న ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు జనతా ట్రస్టు చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి తెలిపారు. నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు శిభిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శిభిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీతో పాటు మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆత్మీయ భవన నిర్మాణానికి అందరూ సహకరించాలి



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల కోసం (అలుమ్ని) ఆత్మీయ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం (ఓఎస్ఏ) అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. త్వరలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.మంగళవారం కళాశాల ప్రాంగణంలో అలుమ్ని భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పూర్వ విద్యార్థుల సంఘం కమిటీ సభ్యులతో కలిసి ఆయన సందర్శించి, స్థల అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కళాశాలలో శరవేగంగా కొనసాగుతున్న నూతన భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించి, ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఈవి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో చదివిన పూర్వ విద్యార్థులందరూ తమ కళాశాల పట్ల ఉన్న అనుబంధాన్ని చాటుతూ అలుమ్ని భవన నిర్మాణానికి స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ భవనం భవిష్యత్ తరాల పూర్వ విద్యార్థులకు సమావేశాలు, సేవా కార్యక్రమాలు, శిక్షణలు, మార్గదర్శక కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఆయన అనుభవం, మార్గదర్శకత్వం కళాశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘానికి శాశ్వత ఆహ్వానితుడిగా ఆయన సేవలను వినియోగించుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సంఘం కమిటీ సభ్యులు ఉమేందర్, భిక్షపతి, సాయిరాజ్, మధుసూదన్, భావనరుషి, కుమార్, శశి, రవి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## పారాక్వాట్ నిషేధంపై కేంద్రం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ

మొదటి పేజీ తరువాయి

దీనిపై తక్షణ చర్యలు అవసరమని ఎంపీ కోరారు.ఈ నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పారాక్వాట్ డైక్లోరైడ్‌పై దేశవ్యాప్తంగా నిషేధం విధిస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేయడం సంతోషకరమని ఎంపీ తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్ దిగుమతి, తయారీ, విక్రయం, రవాణా, పంపిణీ, వినియోగంపై నిషేధం అమలు కానుంది.అయితే ఇది ప్రస్తుతం ముసాయిదా నోటిఫికేషన్ మాత్రమే కావడంతో, జూలై 13, 2026 నుంచి 30 రోజులపాటు అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన అనంతరం తుది నోటిఫికేషన్ జారీ కానుంది. పారాక్వాట్‌పై శాశ్వత నిషేధం త్వరలో అమల్లోకి రావాలని డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు.ప్రపంచంలోని 70కి పైగా దేశాలు ఇప్పటికే పారాక్వాట్‌ను నిషేధించిన నేపథ్యంలో, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆరోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి

బొగ్గు ఉత్పత్తి తగ్గడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 54 వేల కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సంస్థ బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్‌లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని పేర్కొంటూ, నైనీ, తాడిచెర్ల2 బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించడం ద్వారా సంస్థ భవిష్యత్తుకు భరోసా కల్పించామని తెలిపారు. దీనివల్ల బొగ్గు ఉత్పత్తి పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, కార్మికుల సంక్షేమం మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి సింగరేణిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా॥ చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని అన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేపట్టిన సింగరేణి భరోసా యాత్ర కార్మికుల్లో విశ్వాసాన్ని నింపిందన్నారు. నైనీ, తాడిచెర్ల2 బొగ్గు బ్లాకుల కేటాయింపు ద్వారా సింగరేణి భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం భరోసా కల్పించిందని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి, ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరం కార్మికుల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, రామారావు పటేల్, రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు, కేటీపీపీ ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పివిఎన్ఆర్ ఓసి ప్రాజెక్టుకు ఎన్‌ఒసి అనుమతులు ఇప్పించాలి

మొదటి పేజీ తరువాయి

కేటాయించినందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, భూపాలపల్లి ఏరియాలో ప్రతిపాదించిన పివిఎన్ఆర్ (వెంకటాపురం) ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించి, చారిత్రాత్మక రామప్ప గుడిపై ప్రాజెక్ట్ యొక్క ప్రభావాన్నిఅంచనా వేసే ఎన్ ఓ సి (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) అనుమతి ప్రస్తుతం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏ ఎస్ ఐ) న్యూ ఢిల్లీ వారి వద్ద పెండింగ్లో ఉన్నదని వాటి క్లియరెన్స్ అనుమతులు ఇప్పించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని కోరారు. బొగ్గు నిల్వలు, ఉత్పత్తి సామర్థ్యం: ఈ ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 40.43 మిలియన్ టన్నుల అత్యంత విలువైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, సంవత్సరానికి 2.50 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు అనుమతుల కొరకు కేంద్రమంత్రికి ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నుండి వివరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ ఏరియా ఇంచార్జి నూకల చంద్ర మౌళి, బ్రాంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ రావు, ఓసి3 పిట్ సెక్రటరీ కృష్ణా రెడ్డి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీకాంత్, పిట్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, మైన్స్ కమిటీ సభ్యులు పల్లి కృష్ణ, మణిసాగర్, సేఫ్టీ కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాస్, షిఫ్ట్ ఇంచార్జిలు, అసిస్టెంట్ షిఫ్ట్ ఇంచార్జిలు, టెంపుల్, క్యాంటీన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో తాగు నీటి కష్టాలు...




**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో త్రాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను గ్రామంలో గతంలో దొరగా కొనసాగిన వ్యక్తి కుటుంబ సభ్యులు నిర్మించి గ్రామానికి బహుమతిగా ఇచ్చినప్పటికీ దానిని గ్రామపంచాయతీ స్వాధీనపరచుకోకపోవడం వాటర్ ప్లాంట్ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటం వల్ల నిత్యం వాటర్ ప్లాంట్ మరమ్మత్తుల పేరుతో రోజుల తరబడి ప్లాంట్ పనిచేయకపోవడంతో తాగు నీటి కోసం గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. పక్క గ్రామమైన కేశవాపూర్ నుండి తాగునీరు కొనుక్కొని త్రాగవలసిన పరిస్థితి ఏర్పడింది. వాటర్ ప్లాంట్ పాడవుతున్న నీటి కోసం ఇంత ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్న ఎవరిని ప్రశ్నించాలో అర్థం కాని గందరగోళంలో గ్రామ ప్రజలు ఉన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని నిలదీద్దాం అంటే వాటర్ ప్లాంట్ గ్రామ పంచాయతీ ఆధీనంలో లేదు. ప్రైవేటు వ్యక్తులను నిలదీసే పరిస్థితి లేదు . ఇలాంటి పరిస్థితుల్లో ఏమి చేయలేక తాగునీటి కోసం అవస్థలు అనుభవించవలసిన పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో వాటర్ ప్లాంట్ కొనసాగుతున్న వాటి లాభనష్టాలు ఇవి కూడా గ్రామ ప్రజలకు తెలియవు. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న వాటర్ ప్లాంట్ నిర్వహణలో కెమికల్ ఎక్కువగా కలిసిన తక్కువగా కలిసిన ప్రజలకేదన్న ఆరోగ్య సమస్యలు ఎదురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ఈ సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ ప్లాంట్ ను వెంటనే గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని గ్రామ ప్రజలకు తాగునీరు ఇబ్బందులు రాకుండా అందించాలని కోరుకుంటున్నారు.

# అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయాలి

### మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభాకర్




**ప్రజాపక్షం/హనుమకొండ :** ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు అమరవీరుల స్తూపం, శృతి వనం, వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చైతుపాక ప్రభాకర్ కోరారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు అనంతరం మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఉద్యమకారుల మీద పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, నిరుపేద మాదిగ కుటుంబాలకు 200 గజాల స్థలం కేటాయించి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు.చెప్పులు కుట్టుకునే నిరుపేద మాదిగలకు డప్పులు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదమాదిగలకు నెలకి 3,000 రూపాయల పింఛన్ అందించాలి కోరారు.ఈ కార్యక్రమంలో జేరిపోతుల విల్సన్, రమేష్, మహిపాల్, సంగారపు చిరంజివి, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం గ్రామ పంచాయతీకి భద్రత కరువు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని రామచంద్రాపురం గ్రామ పంచాయితి కార్యాలయ నిర్వహణ లేక దయనీయ స్థితికి చేరింది. కార్యాలయం ద్వారాలకు పూర్తిగా శిథిలావస్థకు చేరి పలు చోట్ల డోర్ చెక్కలు ఊడిపోవడం, పెద్ద రంధ్రాలు ఏర్పడడంతో కార్యాలయంలోకి ఎవరైనా సులభంగా ప్రవేశించే పరిస్థితి నెలకొంది. దీంతో కార్యాలయంలో భద్రపరిచిన ప్రభుత్వ రికార్డులు, ముఖ్యమైన పత్రాలు, ఇతర సామాగ్రి భద్రతపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితి పాలకవర్గం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. శిథిలావస్థలో భవనం చుట్టూరా ఉన్న దర్వాజలను వెంటనే తొలగించి కొత్త భద్రతా ద్వారం ఏర్పాటుచేయడంతో పాటు కార్యాలయానికి సీసీ కెమెరాలు, బలమైన తాళాలు వంటి అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రామ పంచాయితి కార్యాలయం, పల్లె ప్రకృతి వనం, హరిత హారం నర్సరీ, క్రీడా ప్రాంగణాలకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ :** విద్య, క్రీడలు రెండింటిలోనూ రాణించేలా విద్యార్థులు ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్‌ఎస్)లో యువజన సేవలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ క్రీడా పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, క్రీడా శిక్షణ, మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నాలుగో, ఐదో తరగతి విద్యార్థులతో ఆంగ్ల, తెలుగు పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు ఆయా క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులు, కోచ్‌లకు సూచించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చి ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డికి ఆదేశించారు.అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ప్రశాంత్, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాధవి, రవికుమార్, డీఈ రాజ్‌కుమార్, యువజన సేవలు మరియు క్రీడల శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి, రెండో దశ మంజూరుకు లబ్ధి దారుల ఎంపికకు సర్వే నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం, విబిజీ రాంజీ ఉపాధిహామీ పథకం తదితర అంశాలపై గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, ము న్సిపల్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఎప్పటికపుడు నిర్మాణ దశలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలకు 3740 మందిని గుర్తించామని ఇప్పటి వరకు 591 మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలినవి వెం టనే చేపట్టేలా లబ్ధి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీకాంత్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఎంపిడివోలు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఏఈలి పాల్గొన్నారు.

# 'సర్' ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా సమర్థవంతంగా పూర్తి చేయాలని, ఫారాల స్వీకరణతో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను సమాంతరంగా చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ పట్టణంలోని దీన్‌దయాళ్ నగర్ కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఫారాల పంపిణీ, స్వీకరణ, నమోదు, డిజిటలైజేషన్ విధానాన్ని పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ఫారాల నమోదును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీంద్రరెడ్డి, సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# యశోదలో అధునాతన ఫేషియల్, మైక్రోవాస్కులర్ ప్లాస్టిక్ సర్జరీలు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** పుట్టుకతో వచ్చే లోపాలు, తీవ్రమైన గాయాలు, కాలిన గాయాలు, సంక్లిష్టమైన క్రానియోఫేషియల్ సమస్యలతో బాధపడుతున్న పిల్లల కోసం అధునాతన ఫేషియల్, మైక్రోవాస్కులర్ ప్లాస్టిక్ సర్జరీలను అందిస్తూ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ పీడియాట్రిక్ రికన్స్ట్రక్టివ్ కేర్ (పిల్లల పునర్నిర్మాణ సంరక్షణ)లో తనదైన ముద్ర వేస్తోందని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అత్యాధునిక మైక్రోసర్జికల్ విధానాలను, సమగ్రమైన మల్టీడిసిప్లినరీ కేర్ ను జోడించి, ఆసుపత్రి వ్యక్తిగతీకరించిన చికిత్సను అందిస్తుందని,దీని ద్వారా శరీర అవయవాల పనితీరు రూపాన్ని మెరుగుపరచి, పిల్లలు మరింత ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేలా సహాయపడుతుందని అన్నారు. ఆసుపత్రి చిన్న వయసు పేషెంట్లకు, వారి కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను, సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని అందించే వినూత్న చికిత్సా ఎంపికలను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంజీవ్,అసిస్టెంట్ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి అక్రమ ఇంటి నిర్మాణం

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా మంగపేట మండలంలోని తహాహసిల్దార్ కార్యాలయం పక్కన కస్తూర్బా హాస్టల్ పక్కన ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 20 ఈధులకుంట చెరువు శిఖములో గిరిజనేతరుడైన ప్రభుత్వ ఉద్యోగి ఎండి మున్వర్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని మంగపేట తహశీల్దార్ తోట రవీందర్ ను కలిసి మెమొరండం ఇచ్చిన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అనంతరం నాగరాజు మాట్లాడుతూ, ఎండి మున్వర్ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. పలుమార్లు చెప్పిన గిరిజనులను గిరిజన చట్టాలను హేళన చేస్తూ గిరిజన చట్టాలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ఇతనిపై చర్యలు తీసుకోని క్రిమినల్ కేసులు పెట్టాలని మంగపేట తహాసిల్దార్ ను కొరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్యసీమ జిల్లా నాయకులు తోలేం సుధాకర్, ఆక తిరుమలరావు, జబ్బ నరేష్, దొడ్డ విష్ణుమూర్తి, ఈసాల భాగ్యరాజ్, ఎట్టి రవి పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ఐదుగురిని ఆరెస్టు చేసిన ఎస్సై ఆమూల్య

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామ శివారులో స్మశానవాటిక దగ్గర పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించి ఐదుగురిని ఆరెస్టు చేశారు. పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి పోలీసులు నగదును,పేకాట ఆడుతున్న వారిని ఆదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారిలో జంగిటి లక్ష్మయ్య,బొడ్డు ఒదెలు,బొడ్డు శ్రీకాంత్, కుర్రె సురేష్, రాసమల్ల కుమారస్వామి ఉన్నారు. వారి వద్ద నుంచి పేకాట ముక్కలు, నగదును స్వాదీనం చేసుకోని పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కానిస్టేబుల్ మహేందర్ ఉన్నారు.

# 'సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని సంప్రదించాలని, ఒక కుటుంబంలో ఒక సభ్యుని మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎల్‌వోలు ఓటర్లతో మర్యాదగా వ్యవహరించి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బీఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## 'సర్'పై అవగాహన కల్పించాలి

ప్రజాపక్షం/జనగామటౌన్: ప్రత్యేక ఓటరు జబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రతి అర్హత కలిగిన ఓటరు అవగాహన పెంచుకుని గడువు లోపు దర ఖాస్తులు సమర్పించాలని సియాసత్ దినపత్రిక న్యూస్ ఎడిటర్ అమిర్ అలీ ఖాన్ సూచించారు. జనగామలో అడ్వకేట్ మహ్మద్ జమాల్ షరీఫ్ నివా సంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఆయనను శాలు వతో సన్మానించారు. ఈ సమావేశంలో ముస్లిం నాయకులు అన్వార్, ఆరిఫ్, కలీముద్దీన్ జావేద్, ఖుర్షీద్ సిరాజ్, మన్నాన్ రాణి, షహనవాజ్, సుఫి యాన్, రఫీ మతిన్, హనీఫ్, లాయక్, తయ్యబ్, అబ్బాస్, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీరం వద్ద మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/కాళేశ్వరం: ఆరోగ్యం క్షీణించడంతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని కాళేశ్వరం గోదావరి తీరం వద్ద ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...వరంగల్‌లోని సుందరయ్య నగర్‌కు చెందిన కొప్పుల మల్లేశం గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో బాధ పడుతుండగా తన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్ళారు.ఆయ నకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆయన శరీరంలో లివర్ చెడిపోయిందని చెప్పడంతో అప్ప టినుండి మానసిక బాధతో కుంగిపోయిన మల్లేశం సోమవారం రోజు తన ఇంటిలో ఎవరికి చెప్ప కుండా వెళ్ళిపోయాడు.ఇంటిలో కనపడకపోయే సరికి తన తండ్రికి కొడుకు ఫోన్ చేసి ఎక్కడున్నా వని అడగడంతో రేపు ఇంటికి వస్తానని చెప్పి తన ఫోన్ కట్ చేసాడు.ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో కాళేశ్వరం గోదావరి తీరం వద్ద ఓ వ్యక్తి శవాన్ని గుర్తించిన పోలీసులు మృతుని కుటుంబ సభ్యులకు సమా చారం అందించారు,ఆరోగ్యం సరిగా లేక కాళే శ్వరం వచ్చి మధ్యంలో పురుగుల మందు కలుపు కొని సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కాళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 18,19న తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు

ప్రజాపక్షం/మహబూబాబాద్: జూలై 18 19న కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర రామ్మూర్తి నాయక్ పిలుపునిచ్చారు. స్థానికి సిపిఐ కార్యాలయం వీరభవన్‌లో బుధవారం మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ రాష్ట్రంలో గిరిజన సమస్యల పరిష్కారానికి గిరిజన సమాఖ్య ఉద్యమిస్తుందని, కేంద్ర ప్రభుత్వం 10% రిజర్వేషన్లు అమలు చేయకుంటే ఆందోళనలు తప్పవని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసింది బిజెపి మోదీ ప్రభుత్వం ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గిరి జన గ్రామ పంచాయతీల అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలని, గిరిజనులకు మూడెకరాల భూమి ఇవ్వాలని, తండాల్లో గూడాలో నివసించే గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18, 19 తేదీల్లో పాల్వంచలో జరిగే రాష్ట్ర మహాసభలకు వేలాదిమంది గిరిజనులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్ర మంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రవీందర్, నాయకురాలు పద్మ వెంకన్న, సుమన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేపలను చంపడం దుర్మార్గపు చర్య





ప్రజాపక్షం /నడికూడ : హనుమకొండ జిల్లా నడికూడ మండల తిమ్మాయికుంట చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విషపు మందు పోయ డంతో చెరువులోని చేపలు చనిపోవడంతో సుమారుగా లక్ష రూపాయలు నష్టపోయా మని నడికూడ గ్రామ ముదిరాజ్ సంఘం చైర్మన్ తాళ్ళ శ్యామ్ రాజ్ తెలియజే శారు.వారు మాట్లాడుతూ చేపల వ్యాపారమే ముదిరాజ్ కులస్తులకు జీవనోపాధి అని చేపలను చంపడం దుర్మా గ్గపు చర్య అని చేప పిల్లలపై మీ ప్రతాపం చూపిస్తారా అని చేప పిల్లలు మీకు ఏం అన్యాయం చేశాయని చంపారని ముదిరాజ్ కులస్తుల నోటికాడి కూడు లాగే సుకున్నారని మండిపడ్డారు.రాత్రి,పగలు అను తేడా లేకుండా చెరువులోని చేపలను కాపాడుకుంటూ వస్తు న్నామని,ఇంతటి దుర్మార్గం పనిచేసిన వారిపై సంబం ధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ కుల స్తులకు న్యాయం చేయాలని కోరుతున్నానని తెలిపారు.

## కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి వరంగల్ పోలీస్ కమిష నర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు మంగళవారం వరం గల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో స్థానిక కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కళా శాల సమావేశ ప్రాంగణంలో వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో పెండింగ్‌లో వున్న వివిధ రకాల నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, కేసుల ఛేదన, పెండింగ్ కేసుల స్థితి, శాంతిభద్రతల పరిస్థితి, మహి ళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, కేసుల్లో నిందితుల అరెస్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని, చోరీ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును చట్టపరమైన ప్రక్రియ అనంతరం బాధితులకు త్వరగా అందించే చర్యలు చేపట్టాలని. అలాగే మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా పాఠశాలల పరిసరాల్లో గుట్కా, సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా అరిక ట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశిం చారు. ప్రజల నుంచి అందే ప్రతి పిటిషన్‌ను తప్పనిస రిగా నమోదు చేసి, వెంటనే విచారణ అధికారిని నియ మించి నిర్దిష్ట గడువులో నాణ్యమైన విచారణ పూర్తి చేయాలని తెలిపారు. డయల్ 100 ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు సకా లంలో సేవలు అందించాలని సూచించారు.శాంతిభద్ర తలకు భంగం కలిగించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి, అవసరమైన చోట రౌడీ షీట్లు తెరవాలని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ ఈ సమావేశంలో డిసిపిలు అకింత్ కుమార్, ధారా కవిత, రాజమహేంద్రనాయక్, కిషోర్ సింగ్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికా రులు (ఎస్‌హెచ్‌వోలు), ప్రత్యేక విభాగాల అధికారులు మరియు కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికా రులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌ను పరిశీలించిన డిసిపి అధ్యక్షురాలు ధన్వంతి



ప్రజాపక్షం/జనగామ : జనగామ పట్టణంలో జరుగు తున్న స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ ప్రక్రియను డిసిసి అధ్యక్షురాలు కావత్ ధన్వంతి పరిశీలించారు. హెల్ప్‌డె స్కను సందర్శించి ఫారాల పంపిణీ, నింపడంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధన్వంతి మాట్లా డుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాల న్నారు. తమ ఓటరు వివరాలను సకాలంలో పరిశీలించి అవసరమైన పత్రాలను సమర్పించి బిఎల్ఓలకు సహక రించాలన్నారు. ప్రతి అర్హులైన ఓటర్‌కు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించాలన్నారు. రెండో చోట్ల ఓటు హక్కు ఉన్న వారు నిబంధనల ప్రకారం ఏదైనా ఒక చోట మాత్రమే ఓటరుగా నమోదు చేసుకోవాలనిఇ, విదే శాల్లో ఉన్న వారు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఆన్‌లైన్ ద్వారా ఎస్ఐ ఫారాలు నింపాలన్నారు. జిల్లా మైనార్టీ సెల్ మాజీ అప్సర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రస్ట్‌బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మజీద్ అప్సర్, డిసిసి జనరల్ సెక్రెటరీ అన్వర్, జాఫర్ షరీఫ్, మున్నీబేగం, తారీక్, ఇస్మాయిల్, అజారుద్దీన్, అలీమొద్దీన్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపానం నిషేధం: గ్రామసభ తీర్మానం



ప్రజాపక్షం/కన్నాయిగూడెం: ము లుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంజా సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏటూరు గ్రామ సర్పంచ్ కురుసం రమాదేవి, హాజరై మాట్లా డుతూ, ఏటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఏటూరు, సింగారం, పాలాయిగూడెం, గ్రామాల్లో మద్యపానం (గుడుంబా, నాటుసారా) కిరాణా షాపుల్లో కోటర్లు, బీర్లు, అమ్మరాదని నిషే ధిస్తూ గ్రామంలో ఎవరైన అక్రమసరఫరా, మరియు అమ్మరాదని ఎవరైన అమ్మితేచూసి గ్రామ పంచాయతీకి సమాచారం అందిస్తే వెయ్యి రూపాయల బహుమానం, అమ్మిన వారికి 10, వేల రూపాయలు జరిమానా, గ్రామంలో రేషన్ కార్డు తొలగించడం జరుగుతుందని దీనితో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామసభలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ చర్యలు నేటి నుండి పాటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిట్యాల మహేశ్వరి, వార్డ్ సభ్యులు మండపు అంకుమల్లు, గావిడి నాగబాబు, చెరుకుల రమాదేవి, తల్లడి లక్ష్మయ్య, పళ్ళ శ్రీను, కురుసం స్వరూప, చిట్యాల రాంబాయి, గ్రామ పెద్దలు గాయం రాజబాబు, బండి రవీందర్, గద్దం నరేందర్, పోశెట్టి శ్రీను, గుగ్గిల సాయి కిరణ్, గ్రామస్తులు, యువ కులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కెజిబివిలో డైనింగ్ ఏర్పాటు చేయాలి: కలెక్టర్

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: ప్రతి కేజీబీవీలో డైనింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని జఫర్‌గఢ్ మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంద ర్శించి పాఠశాలలోని వివిధ భాగాలను పరిశీలించారు. విద్యార్థిను లకు అవసరమైన విద్యుత్‌తోపాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కిచెన్ పరిసరాలలో ఎలాంటి చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థినులు సౌకర్యవంతంగా భోజనం చేసే విధంగా ప్రతి కేజీబీవీలో డైనింగ్ ్నింగ్ ఏర్పాటుచేయాలని అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఓ కృష్ణవేణి

ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవి పేట, బూర్గుపేట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సంద ర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల సేక రణ, బీఎల్‌ఓ యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయా లని సంబంధిత బీఎల్‌ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంక టాపూర్ మండల తహసిల్దార్ గిరిబాబు, డిప్యూటీ తహసిల్దార్ భవాని ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నితీష్ ,బి ఎల్ ఓ లు సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నరామన్ చర్లలో ముమ్మరంగా 'సర్' ప్రక్రియ

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని చిన్న రామన్ చర్ల గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం గ్రామంలో ఉప సర్పంచ్ బెజగం నరేష్ ఆధ్వర్యంలో, బీఎల్‌వో శ్యామలతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దులగుట్ట చైర్మన్ ఈదులకంటి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరేష్, దేవస్థాన డైరక్టర్లు కృష్ణ మూర్తి, రాజయ్య, కపిల్, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: ఎస్ఎఫ్ఐ

ప్రజాపక్షం/దేవరుప్పుల: అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సచివాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరి గింది. ఈ కార్యక్రమానికి వెళ్లకుండానే ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సంతోష్‌ను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌లో బంధించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, నాయ కులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా, న్యాయ మైన డిమాండ్ల కోసం పోరాడుతున్న విద్యార్థులపై అక్రమ అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్యంపై దాడి అన్నారు. కార్యక్రమానికి వెళ్లకుం డానే ముందస్తు అరెస్టులు చేయడం దారుణమన్నారు. అక్రమ అరెస్ట లతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో 500 మందికి అన్నప్రసాద వితరణ

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: అమావాస్యను పురస్కరించుకుని స్థానిక మండల కేంద్రంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా అమావాస్య రోజున ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆ సంఘం నాయకులు తెలిపారు. సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ గందె సోమన్న, సంఘం నాయకులు రమేష్, శ్రీనివాస్, అశోక్, సుధీర్, నాగరాజు, పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో గుడిసెలు లేని గ్రామాలే లక్ష్యం

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి
## కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/కొల్చారం :** జిల్లాలో ప్రతి అర్హ కుటుంబా నికి పక్కా ఇల్లు అందించి గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. కొల్చారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ ప్రతిమా సింగ్, హౌసింగ్ పీడీ మాణిక్యం, తహసీల్దార్ శ్రీనివా సాచారి, ఎంపీడీఓ రహీం మున్నీసా బేగం, సర్పంచ్ దేవన్న గారి శేఖర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లను ఇంకా ప్రారంభించని లబ్దిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. జిల్లాలో మొదటి విడతలో మంజూరైన 9 వేల ఇళ్లలో 83 శాతం పురోగతి నమోదైందని, ఇప్పటికే 1,700 ఇళ్ల నిర్మాణం పూర్తై గృహప్రవేశాలు జరిగా యని తెలిపారు. రెండో విడతలో గుడిసెల్లో నివసించే వారికి తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్న కలె క్టర్,నిజమైన అర్హులను గుర్తించి ప్రతి పేద కుటుంబా నికి ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఓటరు జాబితా సమగ్ర సవ రణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో ఎస్ ఐ ఆర్ ను తాసిల్దార్, ఎంపీడీఓతో కలిసి బిఎ ల్వోలు నిర్వహిస్తున్నా ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ పురోగతిపై ఆరా తీశారు. ఫారాలు పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, పూర్తిగా పూరించిన దరఖాస్తులను తిరిగి సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

# నందగోకుల్‌లో 'సర్' 100 శాతం పూర్తి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ సర్వేలో భాగంగా నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో ప్రక్రియ 100 శాతం పూర్తయిందని, బీఎల్వో అంతం జ్యోతి తెలిపారు. గ్రామంలో మొత్తం ఓటర్లు 786 ఉండగా, ఐదుగురు సభ్యుల ఓట్లు డబుల్ ఉండడంతో తీసివేయగా, 781 ఉన్నాయని, ఎన్యూమరేషన్ ఫారంలను స్వీకరించడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.

# 'సర్' ప్రక్రియ నమోదు పరిశీలన



**ప్రజాపక్షం/రేగోడ్:** 'సర్' ప్రక్రియ నమోదును తహసీల్దార్ దత్తిరెడ్డి పరిశీ లించారు. గ్రామ పంచా యతీల వద్ద ఎన్యూమరేషన్ ఫారం స్వీకరణకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నమోదు చేస్తున్నామని తహసీల్దార్ దత్తిరెడి అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, జిపిఒలు ఆయా పార్టీ నాయకులు ఎన్యూమరేషన్ ఫారం వివరాల నమోదుకు ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, అధికారులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు చోటు మియా, వట్టిపల్లి మార్కెట్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, ప్రభాకర్, మల్లి కార్జున్, కృష్ణ హరీష్, తదితరులు పాల్గొన్నారు,

# హాస్టల్ మెస్ నిర్వహణ కోసం టెండర్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గోమారం ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్‌లో మెస్, నిర్వహణ కోసం ప్రముఖ కేట రింగ్ సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిం చడం జరుగుతుందని గోమారం పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ నారాయణ ఒక ప్రకటనలో తెలి పారు. ఆసక్తి గల వారు ఈ నెల 15వ తేది నుంచి 21వ తేది మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. టెండర్ దరఖాస్తు రుసుము 500 అని, ఇఎండి రుసుము 5000 అని తెలిపారు.

# నిరుపేదలకు అండగా సిఎం సహాయ నిధి

## బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** నిరుపేదలకు అండగా సిఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని సిద్దిపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి గ్రామానికి చెందిన చింతల మల్లేష్ ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసు కోగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునం దన్ రావు సహకారంతో మంజూరైన 60 వేల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కును మంగళవారం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ తో కలిసి లబ్ధిదారు నికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్య క్షులు బక్క వెంకటేష్ గౌడ్, నాయకులు కమ్మరి నరేంద్ర చారి, రాజు ముదిరాజ్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం / కొండా-పూర్ :** కొండాపూర్ మండలం గోపులారం గ్రామంలో సర్పంచ్ మహేశ్వరి సతీష్ ఆధ్వ ర్యంలో మంగళవారం రోజు గ్రామంలో రూ.7లక్షల 50 వేల ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరి సతీష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు ప్ర భుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోళ్ల మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశం గౌడ్, వినీత్ జనయ్య పంచాయతీ కార్యదర్శి ప్రమీల ,గ్రామస్థులు పాల్గొని పనులు త్వరగా పూర్తిచేయాలని ఆకాంక్షించారు.

# పెండింగ్ కరెంట్ బిల్లులు చెల్లించాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని గ్రామపంచాయతీల పెండింగ్‌లో ఉన్న కరెంట్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని మండల అన్ని గ్రామాల సర్పంచ్‌లు మంగళవారం ఎంపీడీఓ వెంకటలక్ష్మి కి, ఎంపీఓ తిరుపతిరె డ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తాము గెలిచినప్ప టి నుంచి ఆరు నెలల నుంచి కార్యదర్శులు చేసిన బిల్లులు, పాత సర్పంచ్‌లు చేసిన పెం డింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, గ్రామపంచాయతీ లకు కూడా ఫ్రీ కరెంట్ ఇవ్వాలని కోరా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజిపేట వెంక టేశం, మోకాళ్ల నవీన్, గినిబైటి ప్రవీణ్, కుమ్మరి హైమావతి ఆంజనేయులు, దొంతి రెడ్డి అరుణ, కొమురయ్య, బేగరి నర్సయ్య, తేజశ్వని రాజేందర్, నారాయణరావు, బానోత్ వినోద్, బానోత్ కవిత పాల్గొన్నారు.

# మై భారత్ నమోదు డ్రైవ్ విజయవంతానికి సమష్టి కృషి

## అదనపు కలెక్టర్ పాండు



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** యువతకు జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే మై భారత్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేం దుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్‌లో మై భారత్ నమోదు డ్రైవ్‌కు సంబంధించి జిల్లా సలహా కమిటీ సమావేశం అద నపు కలెక్టర్ పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చే పట్టిన మై భారత్ కార్యక్రమంలో యువత ఎక్కువ సం ఖ్యలో నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించా లన్నారు. మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న యువ తకు వివిధ జాతీయ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ,నాయకత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి ,శిక్షణలు ,యువజన అభివృద్ధికి సంబంధించిన అనేక అవ కాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలో నిర్దేశించిన నమోదు లక్ష్యాలను సాధించేందుకు గ్రామ ,మండల స్థా యిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యాసంస్థలు, యువజన సంఘాల క్రీడా సంఘాలు , స్వచ్ఛంద సంస్థల సహకారంతో నమోదు ప్రక్రియను వేగ వంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమా వేశంలో డిఆర్‌డిఓ జ్యోతి జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా యువజన ,క్రీడల అధికారి ధనంజనేయులు , జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియేట్, శాఖ అధికారులు, మై భారత్ జిల్లా కార్యక్రమ అధికారి జి.కిరణ్ కు మార్, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ,ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ప్రోగ్రాం అదికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**ప్రజాపక్షం / కొండా-పూర్ :** మండల కేంద్ర మైన కొండాపూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని కొండాపూర్ తహసీల్దార్ బి.అశోక్ , ఎం.పి.డి.ఓ సౌమ్యశ్రీతో కలిసి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను, ఆసుపత్రి ఆవరణలో శుభ్రత ,మందుల నిల్వ వివరాలను పరిశీలించారు. ప్రస వాల సంఖ్య , పలు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల సమస్యలతో ఆసుపత్రికి వచ్చే వారికి అందుబాటులో ఉండి తగిన సమయంలో మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.

# మాజీ జెడ్పిటిసి ఔదార్యం




**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం రూప్లాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేసి మాజీ జెడ్పిటిసి పబ్బమహేశ్‌గుప్తా తన ఔదా ర్యాన్ని చాటారు. పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులకు స్థానిక సర్పంచ్ మలావత్ కిషన్‌నాయక్, నేషనల్ వాలీబాల్ ప్లేయర్ పిల్లుట్ల సంద్ర వినోద్ చేతులమీదుగా స్కూల్ బ్యాగులు అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు సహకారం అందజేసినందుకు మహేశ్‌గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపస ర్పంచ్ రాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీని వాస్, సుమన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి
## జిల్లా ఎస్పి పరితోష్ ఫంకజ్




**ప్రజాపక్షం / సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృ తంగా నిర్వహిస్తోంది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టప్రకారం చర్యలు తీసు కుంటున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జూన్ నెలలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇప్పటి వరకు 14 మందికి న్యాయ స్థానం 2 నుండి 6 రోజుల వరకు జైలు శిక్ష జరిమాన విధించినందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ ప్రాణా లతో పాటు ఇతరుల ప్రాణాలు, కూడా ప్రమాదంలో పడ తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని , మద్యం సేవించి వాహనం నడిపినట్లు గుర్తిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి న్యాయ స్థానంలో హాజరు పరుస్తామని స్పష్టం చేశారు. తిరిగి ఇలాంటి చర్యలు పునరావృతం చేస్తే జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజలం దరు తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోను వాహ నాలు నడపవద్దని సూచించారు. డ్రైవర్ మద్యం సేవించి ఉంటే కుటుంబ సభ్యులు, స్నేహితులు, కూడా వాహనం నడపకుండా అడ్డుకోవాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులకు సహకరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దరిపల్లి చంద్రంను, సిద్దిపేట శాలి వాహన(కుమ్మరి) సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన సంఘం అభివృ ద్ధికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని, మీకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సిద్దిపేట శాలివాహన సంఘం అధ్యక్షుడు దరిపల్లి ఎల్లయ్య,ఉపాధ్యక్షుడు తరిగొప్పుల మల్లేశం,గోవిందారం అజయ్,సెక్రెటరీ దరిపల్లి మల్లయ్య,కోశాధికారి దరిపల్లి రాజయ్య,దరిపల్లి శ్రీనివాస్, ఎల్లం, కనకయ్య పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాపక్షం/కొండపాక : కుకునూరుపల్లి మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా గూడూరి సాయి బాబ, ఉపాధ్యక్షుడిగా గడ్డం నరేష్, క్యాషియర్‌గా అన్నమైన బాలనర్సయ్యను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా చింతల స్వామి, ఈగ చంద్రం, పాల పర్శరాములను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులు యూనియన్ అభివృద్ధి, సభ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

## రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా భూర్గోజు బాలబ్రహ్మం



ప్రజాపక్షం/కొండపాక : తుల్జా భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్యం సంఘం కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి అంజనేయస్వామి ఆలయ అర్చకుడు భూర్గోజు బాలబ్రహ్మంను రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ శాలువాతో సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరేశ్వర శర్మ, కోశాధికారి హరికృష్ణ శర్మ, అధికార ప్రతినిధి మనోహర్ శర్మ, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం వీరభద్రయ్య పాల్గొన్నారు. బాలబ్రహ్మం మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధి, అర్చకుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తానని తెలిపారు.

## సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం



ప్రజాపక్షం/కొండపాకః ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసా కల్పించే వరంగా నిలుస్తోందని కుకునూరుపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుడు ఆకుల భద్రప్ప అన్నారు. తిప్పారం గ్రామానికి చెందిన గడ్డం ఎల్లమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల భద్రప్ప మాట్లాడుతూ, పేద ప్రజలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటోందని పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి



ప్రజాపక్షం/ సిద్దిపేట : జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోని బాలికలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ చూసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి కెజివిబి స్పెషల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి అకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నం, పప్పుడు,గుడ్డు పెరుగును పరిశీలిస్తూ పప్పు నాణ్యత లోపించటంపై ఆసహనం వ్యక్తం చేశారు. చేసిన ప్రతివంటకం విద్యార్థులకు నాణ్యతగా రుచికరంగా పెట్టాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేస్తూ ఉదయం, టిఫిన్, మధ్యాహ్న భోజనంతోపాటు సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనంకు సంబంధించి సరుకులు, విద్యార్థులు హాజరు ప్రకారం ప్రామాణికంగా కొలత ప్రకారం ఇచ్చిన వెంటనే రిజిస్టర్‌లో రాయాలని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాలయంలో సమస్యలపై ఆరా తీశారు. బాత్రూమ్‌లో మైనర్ రిపేర్లు, గ్యాస్ కొరత, విద్యుత్, కోతల బెడద వుందని కలెక్టర్ దృష్టికి తేగా, బాత్రూమ్ మైనర్ రిపేర్లు. గ్యాస్ కొరత లేకుండ చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. విద్యుత్ సమస్యను తీర్చాలని విద్యుత్ శాఖ ఎస్ఈని ఫోన్ ద్వారా ఆదేశించారు. సోలార్ పెన్సింగ్ ఏపుగా పెరిగిన చెట్ల వలన బిల్డింగ్ పైకి కోతులు వస్తున్నాయని చెట్ల కొమ్మలను తొలగిస్తే కోతులు రావని సూచించారు. తల్లిదండ్రులు వదిలేసి బాలికలు కెజిబివికి వస్తున్నారని, వారికి మంచి భరోసా కల్పించాలన్నారు. చదువు, భోజనం. వసతి విషయంలో కొరత లేకుండ ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ బాధ్యతగా చూసుకోవాలని ఎస్ఓ, ఉపాధ్యాయులను ఆదేశించారు.

# స్తంభాలు వేశారు.. లైట్లు మరిచారు

### రాత్రి వేళల్లో ప్రయాణికుల ఇబ్బంది

### ప్రమాదకరంగా సైడ్ డ్రెయిన్ మాన్ హోల్



ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ నుంచి చేర్యాల సూర్యపేట వైపుకు నిర్మించిన జాతీయ రహదారి నిర్మాణ అసంపూర్తిగా నిలిచిపోయాయి. రోడ్డు డివైడర్ మధ్యలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. కానీ వాటికి కనెక్షన్ ఇవ్వకపోవడంతో అవి వెలగడం లేదు. దాంతో రాత్రిపూట ఈ రహదారి వెంట వెళ్తున్న ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి కొండపాక మండలానికి చెందిన ప్రజలు చేర్యాలకు వివిధ పనుల నిమిత్తం వెళ్తూ ఉంటారు. అలాగే వెలికట్ట గ్రామస్తులు సిద్దిపేట వైపు హైదరాబాద్ వైపు ఈ రోడ్డు వెంట నుంచే వెళ్తుంటారు. రాత్రివేళలో చీకటిగా ఉండడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. డివైడర్లపై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేపడుతున్న సమయంలో రోడ్డు వెడల్పు చేసి రోడ్డు కిరువైపులా పెద్ద మురికి కాలువలు నిర్మించారు. నిర్మాణం పనులు నాణ్యతగా లేకపోవడంతో అక్కడక్కడ మ్యాన్ హోల్స్ పగిలిపోయాయి. కొన్నిచోట్ల ఓపెన్ గానే విడిచిపెట్టారు దాంతో ప్రమాదకరంగా తయారయ్యాయి రాత్రి వేళల్లో నడుచుకుంటూ వెళ్లే వారికి ప్రమాదం పొంచి ఉంది. వీటిని నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు.

**వెలికట్ట స్టేజీ వరకు డివైడర్లను ఏర్పాటు చేయాలి: సర్పంచ్ బూర్గుల మానస**

వెలికట్ట క్రాస్ రోడ్ నుంచి చేర్యాల సూర్యాపేట జాతీయ రహదారిపై డివైడర్ తోపాటు తదితర పనులను చేపట్టాలని కొండపాక మండలం వెలికట్ట గ్రామ సర్పంచ్ మానస సురేందర్ రావు కోరారు. ఇటీవల ఎంపీ రఘునందన్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారిపై రాజీవ్ రహదారి క్రాస్ రోడ్డు నుంచి వెలికట్ట స్టేజి వరకు డివైడర్ పనులతో పాటు రహదారి ఆనుకొని ఐమాక్స్ లైట్లు మురికి కాలువల నిర్మాణాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అడ్మిషన్లు ఒకచోట.... తరగతులు మరోచోట..

### జెఇఇ,నీట్ పేరిట అడ్మిషన్లు

### ఎంపిసి,బైపిసి పేరిట తరగతుల నిర్వహణ

### మోషన్ కోటా రాజాస్థాన్ నిర్వాహకం




ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఒక కాలేజీ పేరిట తీసుకొని,అకాడమీ పేరిట బోర్డు ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తూ ఇంటర్ తరగతులు కాదు కోచింగ్ మాత్రమే అని చెబుతూ విద్యాశాఖను పక్కదోవ పట్టిస్తున్న మోషన్ కోటా రాజస్థాన్ సంస్థ. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తా సమీపంలో నూతనంగా కోచింగ్ అకాడమీ పేరుతో వెలిసిన మోషన్ కోటా రాజస్థాన్ జెఇఇ, నీట్ ర్యాంక్‌ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల్లో ఫీజులు లాగుతూ, గుర్తింపులేని అకాడమీ సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ఓ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ చూపించి ఎలాంటి అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కోచింగ్ సెంటర్‌కు అనుమతి అక్కరలేదా,ఫీజు నియంత్రణ లేదా,ఇష్టానుసారం ఫీజులు వసూలు చేయవచ్చా,హాస్టల్‌కు అనుమతులు వద్దా...అసలు అకాడమీకే ప్రభుత్వ అనుమతులు అవసరం లేదా... అంటే ఇవేమి మాకు అవసరం లేద ని, విద్యాశాఖతో మాకు పని లేదు, అనుమతులతో అవసరం లేదని బుకాయిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంపిసి, బిపిసి కళాశాల అని చెప్పి హాస్టల్ సౌకర్యం కూడా ఉందని చెప్పి జాయిన్ చేసుకొని, ఇప్పుడు అకాడమీ సెంటర్ అంటూ ప్రచారం చేయడం వలన అయోమయంలో ఉన్నామని లక్షల ఫీజులు చెల్లించి గుర్తింపు లేనటువంటి విద్యాసంస్థలో చేర్పించామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం స్పందించడం లేదని వాపోతున్నారు. డిఐఇఓ రవీందర్‌ను వివరణ అడుగగా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న అకాడమీ తన పరిధిలోకి రాదని చేతులు దులుకోవడం కోసమెరుపు. అకాడమీ పేరుతో ఎంపిసి,బిపిసి పేరిట తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ,ఒక కళాశాలలో అడ్మిషన్ తీసుకొని,మరో చోట తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ,విద్యాధికారులు తమ పరిధిలోకి రాదు అనటం ఏమిటో అని పలువు చర్చించుకుంటున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి,విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు,విద్యార్థి సంఘనాయకులు తదితరులు కోరుకొంటున్నారు.

## ప్రత్యేక అధికారుల ఆకస్మిక తనిఖీలు

### పాఠశాలలో పారిశుద్ధ్య పనులపై అధికారుల సమీక్ష



ప్రజాపక్షం/కొండపాక : కుకునూరు పల్లి మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎంపీఓలు మంగళవారం కుకునూరుపల్లి మండలంలోని కుకునూరుపల్లి, తిప్పారం, మాత్‌పల్లి, మేదినిపూర్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గ్రామపంచాయతీల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు (జెడ్‌పిహెచ్‌ఎస్), ప్రాథమిక పాఠశాలల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పాఠశాల ప్రాంగణాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను తనిఖీ చేసి, అవసరమైన చోట తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాలలు, గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే

### మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపణ



ప్రజాపక్షం/బెజ్జంకిః మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామ శివారులో చేపట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు గత ప్రభుత్వమే ఇచ్చిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు లింగాల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీమ స్వార్థంతో కమీషన్ల కోసం ఇథనాల్ కంపెనీకి నిర్మాణానికి గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే అనుమతులు ఇచ్చారని గ్రామ పంచాయితీ తీర్మాణాల్లో అప్పుడు వారి ప్రజాప్రతినిధులే ఉన్నారని గుర్తు చేశారు.నేడు మళ్లీ కమీషన్ల కోసం ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎంఎల్‌ఏ డా.కవ్వంపలి సత్యనారాయణ్ణపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్,ఆలయ చైర్మెన్ జెల్ల ప్రభాకర్,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళకళలాడుతున్న పసర పశువుల సంత



ప్రజాపక్షం/-గోవిందరావు-పేట: కొన్ని సంవత్సరాల క్రితం వివిధ కారణాలతో నిలిచిపోయిన పసర పశువుల సంత గ్రామ సర్పంచ్ భూక్య సుమలత చొరవతో మళ్లీ ప్రారంభమై రైతులు పశుపోషకులకు ఎంతో ఉపయోగకరంగా మారింది సంత పునరుద్ధరణతో పసర గ్రామానికి మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గతంలో సంత నిలిచిపోవడంతో పశువుల కొనుగోలు అమ్మకాల కోసం రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది దీంతో సమయం రవాణా ఖర్చులు పెరిగి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ భూక్య సుమలత ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పశువుల సంతను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు ప్రస్తుతం ఈ సంత ప్రతి మంగళవారం రోజున జరుగుతుందని పేర్కొనారు పసర పరిసర గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా రైతులు వ్యాపారులు పెద్ద సంఖ్యలో తరలివస్తూ పశువుల కొనుగోలు అమ్మకాలు నిర్వహిస్తున్నారు దీంతో స్థానికంగా వ్యాపారులు పెద్ద సంఖ్యలో తరలివస్తూ పశువుల కొనుగోలు అమ్మకాలు నిర్వహిస్తున్నారు దీంతో స్థానికంగా వ్యాపార కార్యకలాపాలు పెరగడంతో పాటు గ్రామ అర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తోంది పశువుల సంత పునరుద్ధరణతో రైతులకు ఎంతో సౌలభ్యం కలిగిందని గ్రామ అభివృద్ధికి సర్పంచ్ భూక్య సుమలత తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు గ్రామానికి ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఇదే విధంగా కొనసాగించాలని వారు కోరుతున్నారు.

## అరుణోదయ నాగన్న స్మారక సంతాప సభ పోస్టర్ల ఆవిష్కరణ

25 న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సంతాప సభకు పిలుపు



ప్రజాపక్షం/గూడూరు: గోదావరి లోయ ప్రతిఘటన పోరాట స్వరంగా విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో విశిష్ట సేవలందించిన కామ్రేడ్ అరుణోదయ నాగన్న అమరత్వాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా సంతాప సభలు నిర్వహించాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఈనెల 25 న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సంతాప సభ పోస్టర్లను మంగళవారం గూడూరులోని సీపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈసందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ కామ్రేడ్ అరుణోదయ నాగన్న దాదాపు ఐదు దశాబ్దాల పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షుడుగా కొనసాగుతూ విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి విశేష సేవలందించారని తెలిపారు.పీడిత ప్రజలు శ్రామికులు కార్మికులు రైతులు విద్యార్థుల పోరాటలకు ఊపిరినిచ్చే ప్రజా గాయాలను ఆలపిస్తూ ప్రజల్లో చైతన్యం నింపారని పేర్కొన్నారు. దోపిడి భూస్వామ్య ప్రజావ్యతిరేక విధానాలపై తన గళాన్ని వినిపిస్తూ ఆదర్శ కమ్యూనిస్టు యోధుడిగా నాగన్న నిలిచారని అన్నారు.గొదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అమరులైన విప్లవ వీరుల స్మృతి గీతాలను ఆలపించి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు, జూలై 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న రాష్ట్ర స్థాయి సంతాప సభకు కవులు కళాకారులు కళాభిమానులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు మేధావులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు గజ్జి లింగన్న పెనుక భరత్ కోట్టెం వజ్జయ్య బూర్క యశ్వంత్ పూనెం సమ్మయ్య రమేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



ప్రజాపక్షం/భూపాలపల్లి : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వరం లాంటిదని, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని 46 మంది లబ్ధిదారులకు 46,05,336 / రూపాయలు విలువ గల చెక్కులను గణపురం మండలాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు 18,02,088/ రూపాయలు విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపే గొప్ప సంక్షేమ కార్యక్రమాలు ఇవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అమలు చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, కౌన్సిలర్లు అప్పం కిషన్, కురుమిళ్ళ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు స్వామి, ఆర్టీఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్, వెంకీ యాదవ్, గురుజాల రవి, ప్రుధ్వి, యూత్ కాంగ్రెస్ నాయకులు తోట రంజిత్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం : భూక్యజవహర్‌లాల్



ప్రజాపక్షం/గోవిందరావుపేట: గోవిందరావుపేట మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మంగళవారం పసరలో మండల అధ్యక్షుడు మార్క్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్‌లాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమంతుల రవీందర్ చారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 11సంవత్సరాల పాలనలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కార్యకర్తలకు వివరించారు అలాగే 2026 సమగ్ర ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్‌లాల్ మాట్లాడుతూ గత ఏడాది యాసంగి సీజన్‌లో వడగళ్ల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 5.70కోట్ల నష్టపరిహారం విడుదల చేసినప్పటికీ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదని విమర్శించారు విడుదల చేసిన నిధులు వెళ్లాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని వెంటనే అర్హులైన రైతులకు నష్టపరిహారం అందచేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి మద్దినేని తేజరాజు జిల్లా కార్యదర్శులు కొత్త సుధాకర్ రెడ్డి చందా జ్యోతి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి మురళి సీనియర్ నాయకులు కొమరపాలెం ధర్మారావు కర్ర సాంబశివరెడ్డి రుద్రారపు సురేష్ మంజ నాయక్ ఆకుల రవి అజ్మీర స్వామి బీజేవైఎం ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి



ప్రజాపక్షం/తాడ్వాయి: ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కార్యవర్గ సమావేశం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జోహార్ లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో సాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బూత్ స్థాయిలో ఉన్న ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్‌తో పాటు మండల స్థాయి నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాల ఆలస్యంతో బోరుబావులే ఆధారం



ప్రజాపక్షం/గోవిందరావుపేట: ఈ ఏడాది వర్షాకాలం ఆలస్యంగా ప్రారంభమైనప్పటికి గోవిందరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో రైతులు బోరుబావులు నీటిపై ఆధారపడి వరి నాట్లు ప్రారంభించారు వర్షాల కోసం ఎదురుచూడకుండా సాగు పనులను వేగవంతం చేస్తూ పోలాల్లో నాట్లతో రైతులు బిజీగా కనిపిస్తున్నారు మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే నారుమడులు సిద్ధం కాగా బోరుబావుల ద్వారా నీటిని అందిస్తూ వరి నాట్లు చేపడుతున్నారు వ్యవసాయ కార్మికులతో కలిసి రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నాట్ల పనుల్లో నిమగ్నమవుతున్నారు వర్షాలు ఆలస్యమవుతుండటంతో పంట కాలం మరింత వెనక్కి వెళ్లకుండా ముందుస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నామని రైతులు వెబుతున్నారు అయితే బోరుబావులపై పూర్తిగా ఆధారపడటం వల్ల విద్యుత్ సరఫరా డీజిల్ ఖర్చులు భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి త్వరలోనే విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండితే సాగుకు మరింత ఊరట లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు వ్యవసాయ అధికారులు కూడా వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచిస్తున్నారు ప్రస్తుతం మండలంలోని ప లు ప్రాంతాల్లో బోరుబావుల కింద వరి నాట్లు కొనసాగుతుండగా మంచి వర్షాలు కురిస్తే సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

## విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ సరఫరాకు టెండర్లు

ప్రజాపక్షం/ములుగు: 2026–2027 విద్యా సంవత్సరానికి ములుగులోని ఎనిమిది పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ సరఫరా చేసేందుకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం టెండర్లు ఆహ్వానించింది. టెండర్ దరఖాస్తు ఫారాలు ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, ఫారం పొందదలచిన వారు రూ.6వేల విలువైన డిమాండ్ డ్రాఫ్ట్‌ను ఏదైనా జాతీయకృత బ్యాంకుల్లో జిల్లా విద్యాశాఖాధికారి ములుగు పేరున తీసి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. టెండర్ల ఆమోదం లేదా తిరస్కరణ విషయంలో జిల్లా పర్చేజింగ్ కమిటీ చైర్‌పర్సన్, జిల్లా విద్యాశాధికారికి పూర్తి అధికారులు ఉంటాయని పేర్కొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

ఆర్‌డిఓ.కృష్ణవేణి

ప్రజాపక్షం/ములుగు: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ములుగు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్‌డిఓ కృష్ణవేణి మంగళవారం ఏటూరునాగారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దారు, ఎంపిడిఓ, ఏపిఎం, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణతో పాటు వాటి డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఇంటింటికీ వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించి,ఇ నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జగదీశ్వర్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎన్నికల డిటీ నితీస్, డిటి రాహుల్ వర్మ, బిఎల్‌ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని వినతి

ప్రజాపక్షం/గార్ల : మండలంలోని ముల్కనూరు గ్రామచాలయతిలో నిధుల దుర్వినియోగం జరుగుతున్నాయని వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముల్కనూరు మాజీ ఎంపిటిసి కె. జగన్నాథం,గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదు చేసిన ప్రతులను మంగళవారం ఒక ప్రకటనలో పత్రికకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో 2019 జనవరి నుండి 2026 వరకు పంచాయతీకి వచ్చిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధులు,జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు,పల్లె ప్రగతి నిదులు,ఆదాయ,వ్యయ రికార్డుల బిల్లులు, వోచర్ లను సమగ్ర విచారణ జరపాలని కోరారు.జిపిలో పనిచేస్తున్న మల్టీపర్పస వర్కర్ల పేరు మీద అనేక దఫాలుగా నిధులు డ్రా చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు.పంచాయతీలో నిధులు గోల్‌మాల్ అవుతున్నాయని గతంలో మూడు సార్లు గ్రీవన్స్ లో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదని, నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి ప్రజాదనాన్ని కాపాడాలని వినతి పత్రంలో కోరారు.

## గూడూరులో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పరిశీలన

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో 25 వ పోలింగ్ కేంద్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటు నయోదు ఓటర్ల వివరాల ధృవీకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగా గూడూరు ఉప సర్పంచ్ చంటి స్వామి ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్ని తీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడం అత్యంత ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు కావడంతో పాటు ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాలు కచ్చితంగా ఉండేలా పరిశీలించడం కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారుఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో బీఎల్ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కూరగాయల పంటలతో రైతులకు అధిక లాభాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలం లోని బందంపల్లి, అప్పన్నపేట శివార్లలోని కూరాగయ తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము పరిశీలించారు. ముఖ్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి, పత్తి, మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.పంట మార్పి డి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయాని, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బోర్ల కింద బావులా కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటలు సాగు చేయాలన్నారు.కూరగాయల నారు టమాట, మిర్చి, వంకాయ 100% సబ్సిడీతో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్ధతిలో సాగు చేయాలన్నారు.పొలం శ్రీనివాస్, దామోదరి శ్రీనివాస్ , సంపత్, రైతులు ,కూరగాయల రైతులు పాల్గొన్నారు.

## హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ అంకిత్ పలు హోటళ్లు,తినుబండారాల దుకాణాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సోదాల్లో భాగంగా హోటళ్లలోని వంటగదులను,నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు.ఆహార తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై,కల్తీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే సహించేది లేదని,ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని హోటల్ నిర్వాహకులకు స్పష్టం చేశారు.

## బిందు సేద్యం వైపు రైతులు మొగ్గు చూపాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** బిందు సేద్యం ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని మైదంబండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తా రం మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన పందుల సంజీవ్ అనే రైతు తన పొలంలో బిందు సేద్యం పద్ధతిని అవలంబిస్తూ కాకర సాగు చేస్తున్నారు.ఈ పంటను ఏఈఓ శశిధర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు సేద్యం వైపు రైతులు మొగ్గు చూపాలని,సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా ఆధునిక సాంకేతికతను వాడుకుంటూ సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా,ప్రతి నీటి చుక్కను మొక్కకు ఉపయోగపడేలా చేయవచ్చని తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి బిందు సేద్య విధానాలు రైతులకు ఎంతో లాభదాయకమని,ఇతర రైతులు కూడా ఈ పద్ధతులను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో రైతుతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేకు ప్రజలు, రైతులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం భూ రీసర్వే కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేస్తోందని ,భూ రీసర్వే కార్యక్రమానికి ప్రజలు,రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో తొలి విడతలో ధర్మారం మండలం పైడిచింతలపల్లి, పెద్దపల్లి మండలం నిమ్మన్‌పల్లి, సుల్తానాబాద్ మండలం రెబ్బల్‌దేవ్‌పల్లి, రామగిరి మండలం పన్నూర్, మంథని మండలం మల్లాపల్లి గ్రామాల్లో భూ రీసర్వే కార్యక్రమం ప్రారంభమై కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులు పూర్తవగా,గ్రామకంఠం సర్వే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే జూలై 15 నుంచి అంతర్గాం మండలం సోమనపల్లి,ఎలిగేడు మండలం లోకపేట, పెద్దపల్లి మండలం రంగంపల్లి, పాలకుర్తి మండలం గూడిపల్లి, శ్రీరాంపూర్ మండలం మంగపేట, ఓడెల మండలం గూడెం, మంథని మండలం అంగుళూరు, ముత్తారం (మంథని) మండలం శుక్రవారంపేట గ్రామాల్లో భూ రీసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామాల్లో జూలై 14న గ్రామసభలు నిర్వహించి ప్రజలకు కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.ప్రతి గ్రామంలో రీసర్వే చేపట్టే ముందు గ్రామసభ నిర్వహించి, భూ యజమానులకు కార్యక్రమం ఉద్దేశ్యం, విధివిధానాలను వివరించిన అనంతరమే సర్వే చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. సర్వే అండ్ బౌండరీస్ చట్టం–1923 నిబంధనల ప్రకారం రీసర్వే ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.భూ రీసర్వే కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధిత గ్రామాల ప్రజలు, రైతులు గ్రామసభలకు హాజరై అధికారులు,సర్వేయర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్

## గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) ప్రతినిధులతో బుధవారం జిఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో బి.ఎస్4, బి.ఎస్6 యంత్రాల ఇంజన్ల కోసం స్కాన్ టూల్ (పరికరము) కొనుగోలు చేయడం, ఓసిపి1 సైట్ ఆఫీస్ నుండి సైలో బంకర్ వరకు ఫెన్సింగ్ అలాగే సిహెచ్పి చెక్ పోస్ట్ సైట్ ఆఫీస్ వరకు రోడ్డును నిర్మించడం, షావల్, డ్రిల్ యంత్రాల పరికరాలను అందుబాటులో ఉంచడం, గనిలో డ్రిల్ బిట్లను అందుబాటులో ఉంచడం, కే5, కే6 యంత్రాలకు బుషెస్, బేరింగ్స్, ఇతర పరికరాలను అందుబాటులో ఉంచడం, టాటా హిటాచి షావల్‌కు సింగ్ లాక్ అమర్చడం, సెంటినరీ కాలనీలోని జోన్ 2 క్వార్టర్లకి పడమర నుండి ఒక రోడ్డు వేయడం, పబ్లిక్ హియరింగ్‌లో అలాట్ అయిన ఓపెన్ జిమ్ము లను వివిధ ప్రదేశాలలో అమర్చడం, తెలంగాణ చౌరస్తాలో మరుగుదొడ్లలను నిర్మించడం,సెంటినరీ



కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో దసరా ఉత్సవాలను కంపెనీ నిర్వహించాలని, పబ్లిక్ పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలను అమర్చడం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లోని సర్ఫేస్ ఫ్యాన్ చుట్టూ ఫెన్సింగ్ వేయడం,ఆపరేటర్ కు రూమ్ ఏర్పాటు చేయడం, సర్ఫేస్ సబ్ స్టేషన్ ఫిల్టర్ బెడ్ ఫ్యాన్ కు సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయడం,లాంటి పది అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రామ్ చందర్, డి.తిరుపతి రావు, విజయ రాఘవ, బి.క్రాంతి కుమార్, ఏరియా ఎస్వోటుజిఎంలు రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫ్యాటింగ్, సిహెచ్పి డిజియం కాశీ విశ్వేశ్వరరావు, సివిల్ డిజియం బి.రాజేంద్ర కుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్లు జ్ఞాన సంబందన్,ప్రకాష్,సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, డివై పిఎం వంశీదర్,ఐఈ ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మపై చేసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులైన బీసీ బిడ్డ పోచబోయిన ఈశ్వరమ్మపై యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఉప సర్పంచుల ఫోరం జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేన రమేశ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ బీసీ మహిళను అవమానించేలా మాట్లాడడం సిగ్గుచేటని బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా అవసరమైతే జక్కిడి శివచరణ్ రెడ్డి ఇంటిని ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. బీసీ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే ఏలాంటి వ్యాఖ్యాలనైనా సహించబోమని బీసీ సమాజం ఐక్యంగా తగిన సమాధానం ఇస్తుందని హెచ్చరించారు.

# సర్పంచులపై సర్కార్ సవతి తల్లి ప్రేమ

**ప్రజాపక్షం / రామడుగు :** తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్‌లపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని బిజేపి పార్టీ మండల అధ్యక్షులు మోడి రవీందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు సరఫరా చేసే బావుల కరెంటు బిల్లులు, వీధి దీపాల బిల్లులు గ్రామ పంచాయతీలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారుల ద్వారా ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధికి ఇప్పటి వరకు నయా పైసా మంజూరు చేయని రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ పన్నుల రూపంలో వసూలైన ఆదాయమును రాష్ట్ర ప్రభుత్వం ఖజానాకు నింపుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రంలోని సర్పంచులు అందరం కలిసి మూకుమ్మడిగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని



సర్పంచులు ఎవరు కూడా ప్రభుత్వానికి బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కోన్నారు. 99 ప్రణాళిక పేరుతో ప్రభుత్వం ఆర్భాటం చేస్తుంది తప్ప అభివృద్ధికి 99 రూపాయలు కూడా మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు నార్లు పోసి నాటు కోసం ఎదురు చూస్తున్నారని రైతుల సంక్షేమం కోసం కాళేశ్వరం నీటిని వెంటనే వరద కాలువకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పోచంపల్లి నరేశ్, బండ తిరుపతి రెడ్డి, జితేందర్, దయ్యాల వీరమల్లు, వేముండ్ల కుమార్, కమలాక, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు స్వల్పకాలిక పంటలు సాగు చేయాలి

**ప్రజాపక్షం/గంగాధర :** ఎల్నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని రైతులు స్వల్పకాలిక పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి వెంకట్ తెలిపారు. మంగళవారం గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వరి సాగును నీటి పారుదల సౌకర్యం పూర్తిగా ఉన్న భూముల్లో మాత్రమే చేపట్టాలని సూచించారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయం పంటల వైపు మళ్లాలని కోరారు. ఆగస్టు 1 నుంచి 15 వరకు కంది, అలసంద, ఉలవలు వంటి పంటలు వేసుకోవడానికి అనువుగు ఉందని ఆగస్టు 16 నుంచి 31 లోపు నువ్వులు, ఇతర పప్పు ధాన్యాలు, నూనె గింజలు, కూరగాయలు వంటి తక్కువ కాలపరిమితి గల పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఇవ నీటి అవసరం తక్కువగా ఉండి తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వాతావరణ మార్పులను అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం వల్ల నష్టాలను తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన జెండావిష్కరణ



**ప్రజాపక్షం/రామడుగు:** మండలంలోని గోపాలరావుపేట్ గ్రామంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ సీనియర్ నాయకులు సీపెల్లి వెంకటేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ హాజరై టిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ కవితక్క నాయకత్వంలో ప్రజలకు ఉచిత విద్య, ఉచివ వైద్యం, రైతే రాజు నియమకాలు, సామాజిక తెలంగాణనే లక్ష్యంగా పాంచజన్య పథకాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సబ్బండ వర్గాలకు సమన్యాయం జరిగుతుందని అన్నారు. ఈనెల 20న రామగుండంలోని సింగరేణి కార్మికుల కోసం కవితక్క తలపెట్టే నిరాహార దీక్షలో తెలంగాణ రక్షణ సేన సైనికిలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, సీనియర్ నాయకులు గుండేటి తిరుపతి, పిట్టల సత్యం, గాలిపెల్లి రత్నాకర చారి, బీసీ విభాగం అధ్యక్షులు శ్రీరాముల రమేశ్, ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మ ణ్, సీనియర్ నాయకులు బుడిగే పరశురాం గౌ, బాసవేణి రాజేందర్ రవి శంకర్ బాబు, రాజు, శ్రీకాంత్, రవి, శంకరయ్య, స్వామి, మధు, తిరుపతి, శేఖర్ రాజు, రాజుమల్లయ్య, సుధాకర్, మధు మహిళా విభాగం నాయకురాలు ధ్యావ శారదలు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి సర్కారే

**ప్రజాపక్షం/మానకొండూర్ :** తెలంగాణలో రాబోయేది బిజేపి సర్కారేనని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరచారి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలు, శక్తి కేంద్రాలు, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట కార్యచరణ తదితర అంశాలపై వారు సమగ్రంగా వివరించారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు, ఓబీసీ రాష్ట్ర నాయకులు అప్పని తిరుపతి, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి మియపురం లక్ష్మ ణాచారి, ప్రధాన కారయదర్శులు శీలం కుమార్, భాషబోయిన ప్రదీప్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆవుదారి విజయ, మండల మోర్చాల అధ్యక్షులు, మండల పదాధికారులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.